# కొల్లాపూర్ లోని పీజీ, డిగ్రీ, జూనియర్ కళాశాల "విద్యార్థినీలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ"....

కొల్లాపూర్, ఫిబ్రవరి 21.
కొల్లాపూర్ పట్టణం లోని పీజీ డిగ్రీ జూనియర్ కళాశాలల విద్యార్థినీలకు అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు ఎల్.బి.నగర్, హైదరాబాద్ క్లాస్మేట్ క్లబ్ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల కవిత(భర్త పెండ్యాల విజయ్ కుమార్) క్లాస్మేట్ క్లబ్ హైదరాబాద్ డివిజన్ అధ్యక్షులు పుట్టిన రోజు సందర్భం గా సానిటరీ నాప్కిన్స్ లను క్లాస్మేట్ క్లబ్ సభ్యులు పంపిణీ చేశారు.

పెండ్యాల కవిత పుట్టినరోజు సందర్భం గా పురస్కరించుకొని కవిత స్వగ్రామమైన కొల్లాపూర్ నందు క్లాస్మేట్ క్లబ్ కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ పట్టణం లోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్, గర్ల్స్ జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలెజ్, మరియు పిజీ కాలెజ్ ల లోని విద్యార్థినిలకు సానిటరి నాప్కిన్స్ లను కొల్లాపూర్ క్లాస్ మెంట్ సభ్యులు బుధవారం రోజు అందించారు.




ఈ సందర్భం గా ఆయా కాలేజీలలోని విద్యార్థినిలు మరియు మహిళా సిబ్బంది విద్యార్థినులకు ఎంతో ముఖ్యమైన కనీస అవసరాన్ని గుర్తించి సమయానికి అనుకూలం గా సహాయం అందిస్తున పెండ్యాల కవిత కి ప్రత్యేకమైన అభినందనలు కృతజ్ఞతలు తెలియ జేశారు.

ఈ కార్యక్రమం లో తాలూకా ప్రధాన కార్యదర్శి కాశీపురం మహేష్, తాలూకా ఉపాధ్యక్షులు మొబైల్స్ రాయుడు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ పాఠశాలల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పెండ్యాల కవిత తన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పెదకుండూరు లో ఉన్న సాయి యాదాద్రి సేవాశ్రమం లో వృద్ధులకు మరియు సరూర్నగర్ లోని వైదేహి ఆశ్రమం లో విద్యార్థినిలకు బుధవారము రోజు భోజన వసతి నీ కల్పించారు.

యస్.పి.మల్లికార్జున సాగర్,
సీనియర్ జర్నలిస్ట్,
కొల్లాపూర్ 99850 85352.